## రైతుకు ఆర్థిక సహాయం అందించిన ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం, గద్వాల జిల్లా, అయిజ మండలం, ఉత్తనూరు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంత్రాలయం వైసిపి రాష్ట్ర యువజన నాయకులు ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఉత్సవాలకు శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. అయితే ఈ పోటీల్లో పాల్గొన్న ఎద్దు తీవ్రంగా గాయపడింది. ఇందుకు స్పందించిన ప్రదీప్‌రెడ్డి ఎద్దు వైద్యం ఖర్చు నిమిత్తం రైతుకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగువిస్తీర్ణం పెంచాలి : ఏడిఎ సునీత



**ఆలూరు రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క రైతు చిరుధాన్యాల సాగువిస్తీర్ణం పెంచాలని ఆలూరు ఏడిఎ సునీత అన్నారు. శనివారం మండల పరిధిలోని హులేబీడు గ్రామంలోని వైఎస్సార్ రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయాధికారి వెంకటేశ్వరగౌడ్ అధ్యక్షతన చిరుధాన్యాల సాగుపై సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏడిఎ సునీత మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుపైన మరియు వాటి ఆరోగ్య విలువలపైన రైతులతో చర్చించినట్లు తెలిపారు. 2023 సంవత్సరం చిరుధాన్యాల సంవత్సరంగా భారతదేశ సూచన మేరకు ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందన్నారు. చిరుధాన్యాలను రోజువారి ఆహారంగా తీసుకోవడం వలన అనేక రోగాలు అరికట్ట వచ్చున్నారు. ప్రభుత్వం కూడా గిట్టుబాటు ధరకు చిరుధాన్యాలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. చిరుధాన్యాల పెట్టుబడి తక్కువని రాబోయే సంవత్సరాల్లో చిరుధాన్యాల ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. మండల వ్యవసా య సలహా మండలి చైర్మన్ వెంకటేశప్ప, ఐకెపి ఏపిఎం ఆంజనేయులు, ఎంపిటిసి రమేష్ తదితరులున్నారు.

## అత్యంత వైభవంగా శ్రీసూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం



**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:** శ్రీ ఛాయాఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి పురస్కారించుకొని తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, కుంకుమార్చనలు, హోమం జరుగగా 10 గంటలకు అంగరంగా వైభవంగా అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీఛాయాఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామిల కళ్యాణం సాంప్రదాయబద్దంగా, వేదమంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాల మధ్య అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల మధ్య ఆలయ అర్చకులు చిత్తూర్ సురేష్‌కుమార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నూతనంగా ఏర్పాటు చేసిన రథంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ఆశీనులు కాగా పట్టణ పురవీధుల గుండా తిరుగుతు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పదిలో మంచి మార్కులు సాధించాలి - విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

**గడివేముల, జనవరి28, ప్రభాతవార్త ;** విద్యార్థులు పదిలో మంచి మార్కులు సాధించాలని శివ శివాని విద్యాసంస్థల అధినేత శ్యాంసుందర్ కోరారు. మండలంలోని గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు గని గ్రామస్తులు శాంతినగర్ శివ శివాని విద్యాసంస్థల అధినేత శ్యాంసుందర్ రూ.25 వేలు విలువచేసే స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదవాలని, తెలివితేటలు అనేవి ఒకరి సొత్తు కాదని, కష్టపడితే ఎంతటి విజయాన్ని అయినా సునాయాసంగా సాధించవచ్చున్నారు. అలాగే పదో తరగతి మెయిన్ ఎగ్జామ్‌లో బాలబాలికలు ఎవరైతే ఎక్కువ మార్కులు సాధిస్తారో వారికి రూ.10 వేలు బహుమతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన అందజేస్తామన్నారు.. ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యారు కుఉ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందన్నారు, అలాగే పాఠశాల హెచ్‌ఎం డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కర్నూలు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు సుకన్య, శేషమరాజు, మహబూబ్‌బాషా, సూర్యప్రకాష్‌రెడ్డి, ఇమామ్‌వలి, రవినాయక్, రాములు, పుల్లయ్య, సోమన్న, వసంత్‌నాయక్, రవీంద్రనాయక్, రామాంజనేయులు, వివేక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలలో చల్లా కుటుంబం



**అవుకు, జనవరి28, ప్రభాతవార్త:**

అవుకు మండలంలోని శివవరం గ్రామంలో శనివారం వైభవంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో చల్లా కుటుంబ సభ్యులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి, చల్లా విజయ్ భాస్కర్‌రెడ్డి, అవుకు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిలు సూర్యభగవానుడిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆలయ అర్చకులు చల్లా కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ రథసప్తమి వేడుకల సందర్భంగా అవుకు మండల ప్రజలు సుఖసంతోషా లతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు చల్లా కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం శివవరం గ్రామంలోని వైసీపీ నాయకుల కుటుంబాలను మరియు ప్రజలను సందర్శించుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.

## రిటైర్డ్ ప్రిన్సుపాల్ కుటుంబాన్ని ఓదార్చిన బిసి



**కోవెలకుంట్ల, జనవరి 28, ప్రభాతవార్త :** అర్యవైశ్య ప్రముఖుడు, రిటైర్డ్ ప్రిన్సుపాల బైసాని జనార్ధనశెట్టి (65) మృతి చెందడముతో అయన కుటుంబానికి మాజీ యంయల్‌ఏ బిసి జనార్ధనరెడ్డి శనివారము పరామర్శించారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిని రిటైర్డ్ ప్రిన్సుపాల్ జనార్ధనశెట్టి హైదరాబాదు అసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతి చెందారు. అయితే రోజు బిసి కుప్పం పర్యటలో ఉండటముతో శనివారము రాత్రికి కోవెలకుంట్లకు వచ్చిన జనార్ధశెట్టి కుటుంబాన్నిఇ పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజ.ఈ యంపిపిబివిప్రసాదరెడ్డి, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి లాయరు శ్రీకాంత్ సొదరదిన్నె బండ్ల దస్తగిరి మృతుని సోదరుడు బైసాని సత్యం, తదితరులు ఉన్నారు.

## నిర్మాణలు సరే మాకు కనీస అవసరాలు కల్పించండి



**కోవెలకుంట్ల, జనవరి 28, ప్రభాతవార్త :** ఇళ్లు మంజూరు చేశాము నిర్మాణాలు చేపట్టండి అంటున్నారే కాని వాటి నిర్మాణలకు కావల్సిన కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని యస అర్‌బిసి కాలనీలో నిర్మాణాలు చేస్తున్న లబ్ధిదారులు యంపిడిఓ మహమ్మద దౌలా, తహశీలుదారు పుష్పకుమారిని కోరారు. శనివారము తహశీలుదారు, యంపిడిఓలు కలిసి స్థానిక యస్‌అర్‌బిసి కాలనీలో జరుగు తున్న జగనన్న శాశ్వత గృహాలను నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లారు అయితే అక్కడ నిర్మాణలు చేసపట్టుతున్న లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలని అంటున్నారు సరే మీకు కనీస అవసరాలో ప్రదానమైనది నీరు దానికి సమకూర్చాలని కోరారు. ముఖ్యంగా నిర్మాణాలకు నీరు లేకపోతే పనులు జరుగని విషయము మీరు కూడా తెలుసునిన చెప్పారు. దీనికి స్పందించిన యంపిడిఓ గ్రామ పంచాయితీ సిబ్బందికి పోన్ చేసి అక్కడ ఏర్పాటు చేసిన తొట్లలోని నీటిన సరఫరా చేయాలని అదేశాలు జారీ చేశారు.

## ఇళ్ల నిర్మాణము చేపట్టక పోతే పట్టారుద్దు చేస్తాం



**బిజినవేముల(కోవెలకుంట్ల), జనవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి పేదల కోసం భూములు కొనుగోలు చేసి ఇంటి పట్టాలు ఇస్తేల అందులో ఇళ్లు నిర్మాణము చేపట్టక పోతే వాటిని వెంటనే రద్దు చేస్తామని యంపిడిఓ మహమ్మద్‌దౌలా, తమశీలుదారు పుష్పకుమారి హెచ్చరించారు. శనివారము మండల పరిదిలోని బిజినవేముల గ్రామ సచివాలయంలో జగనన్న గృహని ర్మాణాలపై లబ్ధిదారులతో యంపిడిఓ, తహశీలుదారు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మీరు పేదలని ఇల్లు లేని వారని దయ తలచి మీకు కోట్లు ఖర్చు చేసి భూస్వాముల వద్దనుండి పొలం కొనుగోలు చేసి వాటిని ఇల్ల పట్టాలుగా మార్చ స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేసి నిర్మించుకోమని చెప్పి నేటి వరకు ఒక్క ఇల్లు కూడ కనీసము బేస్ వరకు కూడా సాగలేదంటే చాలా విచాకరమని అన్నారు. వెంటనే నిర్మాణాలు చేపట్టక పోతు పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## లంపి స్కిన్ వ్యాధితో బాధపడుతున్న గోవు

**- తన బిడ్డకు దిక్కెవ్వరంటూ తల్లడిల్లుతున్న గోమాత**



**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశువుల పాలిట పెనుశాపంగా మారిన లంపి స్కిన్ వా ్యధి ఇప్పటికే అధిక సంఖ్యలో ఆవులను బలిగొన్న లంపి స్కిన్ వ్యాధి ఓ లేగదూడ కలిగిన గోమాతకు సోకడంతో తనకేదైనా జరిగితే లేగదూడకు దిక్కెవ్వరన్న విధంగా చూసు ్తన్న గోవును చూసి పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గోవు ను పూజించేవారు, పశుపోషకులు, రైతులు లంపి వ్యాధి బారిన పడిన ఆవుల పై పశువైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి వైద్యం అందించాలని కోరుతున్నారు.

## విజయ పాల డైరీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి -సీఐటీయు

**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** నంద్యాల విజయ పాల డైరీలో అకారణంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయు నాయకులు యల్లయ్య, వై.బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గత 18 నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను అకారణంగా తొలగించడం సబబుకాదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ సత్యజిత్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కార్మికులుగా పనిచేసిన వారిని ఎలాంటి కారణాలు చూపకుండా నాలుగు నెలల క్రితం యాజమాన్యం తొలగించడం దారుణమన్నారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అనేకమార్లు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం తగదన్నారు. అధికారులు, యాజమాన్యం తీరు ఇలానే ఉంటే కార్మిక సంఘాలన్నింటిని కలుపుకుని ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బి.రామాంజనేయులు, జె.శ్రీనివాసులు, నూరుల్లా ఖాద్రీ, రాజబాబు, బాషా, మదన కృష్ణనాయుడు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.6.82లక్షల ఆదాయం



**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు రూ.6,82,409ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు కేశఖండన, వసతి గదుల అద్దెలు, అంగళ్ల లీజులు, స్వామిఅమ్మవార్ల వివిధ సేవల రూపంలో ఈ మొత్తాన్ని భక్తులు చెల్లించినట్లు వారు తెలిపారు. అనంతపురం జిల్లా గుంతకల్‌కు చెందిన టి.రాముడు అనే భక్తుడు 400గ్రాముల వెండి గొడుగును స్వామివారికి సమర్పించినట్లు వారు తెలిపారు. ఉదయాన్నే స్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలను వేదపండితులు జ్వాలచక్రవర్తి, కళ్యాణచక్రవర్తిలు, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామిలు, ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలను తప్పక పాటించాలని ఈవో తెలిపారు.

## ఈనెల 30న సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి28 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలను ఈనెల 30వ తేదిన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ఎమ్మిగనూరు సెబ్ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు సెబ్ సిఐ జయరాం నాయుడు ఓ ప్రకటనలో తెలియచేశారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు తగిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గోనాలని తెలిపారు.

## జమీల్ భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన ఎస్‌బీఐ రోడ్డులో గల డాక్టర్ ఖలీల్ రహిమాన్ కుమారుడు జమీల్(50)(మెడికల్‌స్టోర్) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని జమీల్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంట సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీసీ వెంట పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం తదితరులు ఉన్నారు.

## భూ రీసర్వే పై వీఆర్వోలకు అవగాహన



**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే పై డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి వీఆర్వోలకు శనివారం అవగాహన కల్పించారు. భూ రీసర్వే చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను రైతులతో చర్చించి శాశ్వతంగా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న విషయాన్ని క్షేత్రస్థాయిలోనే వివరించాలన్నారు. క్లిష్టమైన సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సర్వేను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యజిత్, వీఆర్వోలు, ఆర్ఐ శ్రీదేవి, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యం పై రైతులకు అవగాహన

**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోరుమానుకొండ రైతుభరోసా కేంద్రం నందు సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ అధ్యక్షతన రైతులకు ప్రకృతి సేద్యం పై కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శనివారం అవగాహన కల్పించారు. ప్రస్తుతం సాగు చేయడం ఖర్చులతో కూడుకున్న పని అని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రకృతి సేద్యం ద్వారా పంటలను సాగు చేయడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి రావడంతోపాటు ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టించడంలో భాగస్వాములు కావచ్చని రైతులకు శాస్త్రవేత్తలు హితవు పలికారు. ఎక్కువ మంది రైతులు ప్రకృతి సేద్యం చేసేందుకు ముందుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బాలరాజు బృందం, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సునార్ అల్లబకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట వీధిలోని పెద్దపీర్ల చావిడి సమీపంలో సునార్ అల్లబకాష్ గత నెల రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మృతి చెందడం జరిగింది. ఇందులో భాగంగానే శనివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సునార్ అల్లబకాష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం సునార్ అల్లబకాష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, వార్డుమెంబర్ టిప్‌టాప్ కలాం తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి అసోసియేషన్ అండగా ఉంటుంది

**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రిలియంట్ విద్యామందిర్ కరస్పాండెంట్ రంగు రాంమోహన్ ఇటీవల మృతి చెందడంతో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన బేతంచెర్ల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అధైర్యపడకండి అసోసియేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అతి చిన్న వయస్సులోనే రాంమోహన్ మృతి చెందడం అందరిని కలిచివేసిందని పాఠశాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అసోసియేషన్ అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. అనంతరం రాంమోహన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, విజయ్ నాగరాజు, మధు, నరసింహనాయుడు, నాగేంద్రనాయుడు, మల్లేశ్వరయ్య, మౌలాలి తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసిన బాలయ్య అభిమానులు

**కౌతాళం, జనవరి28, ప్రభాతవార్త ;** 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నందమూరి బాలకృష్ణ, మోక్షాజ్ఞ అభిమాన సంఘం నాయకులు శనివారం విడుదల చేశారు. అలాగే నందమూరి తారకరామారావు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచికిమారుపేరుగా నందమూరి బాలకృష్ణ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడన్నారు. బాలకృష్ణ సేవాభావం, పేదలకు సాయం అందించడం, కేన్సర్ ఆస్పత్రి ద్వారా ఎందరికో ఉచితంగా కేన్సర్ ఆపరేషన్‌లు చేయించాడన్నారు. అలాగే నందమూరి తారక రత్న అనారోగా ్యనికి గురికావడం బాధాకరమని, త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద, నరసింహులు, గవిగట్టు బజారి, కౌతాళం రహమాన్, ఎరిగేరి భీమన్న, గవిగట్టు మూకయ్య, పెద్దతుంబళం నాగరాజు, బోంపల్లి వీరేష్, దిద్ది ఈరన్న, కల్లుకుంట లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## దుప్పట్ల పంపిణి

**మహానంది, జనవరి 27, ప్రభాతవార్త:** మహానంది సమీపంలోని చెంచులక్ష్మీగూడెం నందు దుప్పట్ల పంపిణి కార్యక్రమాన్ని నిర ్వహించారు. శనివారం హరె ్ల ్స సొసైటి అధ్వర్యంలో చెంచులక్ష్మీగూడెం నందు డా.చంద్రశేఖర్, మహానంది తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, డా.తారకేశ్వర్‌రెడ్డి వారి సౌజన్యంతో దుప్పట్ల పంపిణి కార్యక్రమాన్నిచేపట్టినట్లు డా.చంద్రశేఖర్ తెలిపారు. డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన గిరిజనుల ఆరోగ్యభద్రతా దృష్ట్యా స్వచ్ఛందసేవా సంస్థ తరుపున దుప్పట్ల పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి మాట్లాడుతూ చెంచు కుంటుంబాలకు ఏదైనా ప్రభుత్వం తరుపున రావాల్సిన అన్నింటిని వచ్చేవిధంగా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మహానంది విఆర్వో మందా శివప్రసాద్, గూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలను సాగుతో లాభాల పంట



**ప్యాపిలి జనవరి28(ప్రభాతవార్త):** చిరుధాన్యాల సాగుతో లాభాల పంట పండుతుందని వ్యవసాయాధికారి షేక్షావలి అన్నారు. స్థానిక కార్యాలయ ఆవరణలో శనివారం చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలను ప్రోత్సహించడం కోసం ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రంలో చిరుధాన్యాలైన జోన్న, సజ్జ, రాగి, సామ, ఆలక, ఊదలు వంటి పంటల సాగుకు అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. చిరుధాన్యాలను పేదవారి ఆహారంగా గుర్తింపు పోందాయి, చిరుధాన్యాలలో పోషక విలువలు అధికంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 2.06 హెకార్టలలో చిరుధాన్యాలను సాగు చేయగా 5,58 లక్షల టన్నుల ఉత్పత్తినిన సాధించిందని వివరించారు. చిరుధాన్యాలను ఆహరంగా తీసుకోవడం వవల్ల రక్తపోటు, కోలెస్ట్రాల్, మధుమేహం, స్థూలకాయం, ఆస్తమా, రోమ్ము కాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. రైతులకు చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ఎనిమిది వారాల ఉపాధి వేతనాలు చెల్లించాలి

**కౌతాళం, జనవరి28, ప్రభాతవార్త ;** మండలంలో పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వారాల ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఎం మండలకమిటీ నాయకులు, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ మండలంలో అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు, కూలీలు నష్టపోతున్నారన్ననరు. వారిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులు కల్పిస్తే పనులు చేసిన వారికి సక్రమంగా బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ఈ ఏమరకు ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. అలాగే రైతులు సాగుచేసిన పత్తి, మిరప, ఇతర పంటలు పూర్తిగా నాశనమయ్యాయని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కన్వీనర్ మేలిగిరి ఈరన్న, ఉలిగయ్య, వీరేష్, వలీ పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**- మోత్కూరులో ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించిన తెదేపా నాయకులు**



**వెలుగోడు, జనవరి28, ప్రభాతవార్త :** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆరాచకపాలనకు స్వస్థిపలుకాలని తెదేపా నాయకులు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో తెదేపా నాయకులు ఇదేమికర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జరుగున్న వైకాపా అరాచకపాలనను ప్రజలకు తెలియచేశారు. తెదేపానాయకులు మాట్లాడుతూ రైతులకు గిటుబాటుధర కలి ్పంచడంలో ప్రభుత్వం విఫమైందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గ్రామాల్లో మౌళికవసతులు కల్పించడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి చూపుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందడం లేదని లేదని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అన్నరపు శేషిరెడ్డి, మాజిసర్పంచ్ అబ్దుల్‌కలాం, అమీర్‌హంజా, భూపాల్‌చౌదరి, రఘుస్వామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మోమిన్‌రసూల్ , ఖలీల్, రామనాయుడు, శంకర్‌రెడ్డి, హుస్సేన్, సయ్యద్, మజీజ్, రమేష్, నాగశేఖర్, సూర్యనారాయణరెడ్డి, నాగశేఖర్, గాండ్ల శివన్న, వెంకటరమణ, శ్రీను, గని, మజీద్‌ఖాన్, గౌండా రఫీ, నూర్, మోత్కూరు గ్రామ నాయకులు రమేష్‌రెడ్డి, గుర్రప్ప, పరమేష్, బాలకృష్ణ, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

